# ప్రభుత్వ భీమాశాఖ; ఆంధ్రప్రదేశ్; హైదరాబాద్

**మెమో నం.07/సాధారణ-1/2013-14** **తేది:05.06.2013**

**విషయం :** సాధారణ -1- బీమా నిర్ధేశాలయం - హై ప్రీమియం - లో ప్రపోజల్ సూచనలు - జారీ చేయుట - గురించి.

**నిర్ధేశము :**

1. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 368, ఆర్థిక మరియు ప్రణాళిక (ఆ.వి.పరిపాలన-2) శాఖ, తేది.15. 11.1994.
2. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 423 ఆర్థిక పరిపాలన -2 శాఖ, తేది.29.11.2005.
3. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 231, ఆర్థిక పరిపాలన -2 శాఖ; తేది.28.06.2010.

***

అన్ని జిల్లా బీమాధికారుల దృష్టిని నిర్ధేశములందలి ప్రభుత్వ ఉత్తర్వులకు తీసుకొనివస్తూ తెలియజేయునదేమనగా, సదరు ఉత్తర్వుల ప్రకారం ' హై ప్రీమియం - లో ప్రపోజల్' పరిస్థితి ఉన్నచో, ఋణ దరఖాస్తుదారులు కలిగియుంది ప్రీమియం చెల్లిస్తూ యున్నచో, వారికి ఋణం మంజూరు చేయుటకు ముందు, తప్పనిసరిగా వారినుండి బీమా ప్రతిపాదన ఫారంపొంది, పాలసీపట్టా జారీ చేసిన పిదపనే ఋణం మంజూరు చేయవలసి యుండును. కానీ చాలా జిల్లాల్లో అలా జరగడం లేదు. ఇది బీమా నిర్ధేశాలయం జారీచేసిన నిబంధనలకు విరుద్ధం.

కావున పై విషయమును తు.చ.తప్పకుండా పాటించవలసిందిగా వారిని ఆదేశించడమైనది. లేని పక్షంలో, తగు క్రమశిక్షణా చర్యలు తీసుకొనబడునని హెచ్చరించడమైనది.

**బి.కన్నారావు**
బీమా సంచాలకులు

అన్ని జిల్లా బీమాధికారులకు
(జిల్లా బీమా కార్యాలయము,
....................................